మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 114/ 05 బుధవారం, నవంబర్ 2023 పేజీలు: 4/వెల రూ5/-

విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంపాదించండి
సెల్:9154842842

2లో

# 'ఆగమైతే ఐదేళ్ల పాటు కష్టాలపాలవుతాం'





-వ్యవసాయ స్థిరీకరణకై రైతుబంధు తెచ్చాం
-తెలంగాణ వచ్చిన్నాడు గందరగోళ పరిస్థితులు
-ఇయ్యాల బ్రహ్మాండమైన సదుపాయాలు
-రైతులు 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా?
-ఈ మోటర్ ఎవరు కొనివ్వాలే..
-తెలంగాణలో 30లక్షల పంపుసెట్లు ఉన్నయ్
-30లక్షల పంపుసెట్లు కొనాలంటే ఎంత డబ్బు కావాలి?
-ధరణి పుణ్యమాని ఎవరి భూమి వాళ్లకే ఉన్నది
-ఎవడూ ఎరాపేరి చేసే అవకాశం లేదు
-ఇబ్రహీపట్నం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
-మన గెలుపును ఎవడూ ఆపలేడు
-కాంగ్రెస్ ఉన్న నాడు ఎవరినీ చూడలేదు
-రూ.200 పెన్షన్ మొఖాన కొట్టింది
-మీ చావు మిమ్మల్ని చావమ్మనది
-ఇవాళ రూ.2వేల పెన్షన్ చేసింది ఎవరు?
-మళ్లీ రూ.5వేల పెన్షన్ పెంచుతామని ప్రకటించాం
-ఎవరు మంచి చేస్తరు.. ఎవరు చెడు చేస్తరు ఆలోచించాలి
-ఆలోచన చేయకుండా ఆగమాగం ఓట్లు వేయొద్దు
-ఏది రాయో.. రత్నమో చర్చ పెట్టాలి
-కాంగ్రెస్ వస్తే కరెంటు పోవుడు ఖాయం
-బీఆర్ఎస్ గెలిస్తే రూ.16 వేల రైతుబంధు
-కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు మాయం
-హాలియా ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
-అభివృద్ధి ఎవరు చేశారో ప్రజలు గుర్తుంచుకోవాలి
-ప్రజలు గందరగోళానికి గురై ఓట్లు వేయొద్దు
-ఐదు సంవత్సరాలు ఇబ్బంది పడాల్సి వస్తుంది
-ఆగమైతే ఐదేళ్ల పాటు కష్టాలపాలవుతాం
-పాలకుర్తి ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

# భీకర పోరు

2లో

## ఇజ్రాయెల్ దళాలకు, హమాస్ మిలిటెంట్లకు భీకర యుద్ధం

## దాడుల్లో వందలాదిగా మృతి

## ఆసుపత్రిలో దాదాపు 600 మృతదేహాలు

## వెయ్యెకరాల ఫామ్‌హౌజ్‌తో పేదలకు టోపీ


- కల్వకుంట్ల ట్రాన్స్‌ఫార్మర్లు పేలుతాయ్
- కాంగ్రెస్ రాగానే కెసిఆర్ కుటుంబం కరెంట్ కట్
- భూదోపిడీని అడ్డుకుని బోనులో నిలబెడతాం
- యువత ఉద్యమిస్తే..కల్వకుంట్ల కుటుంబాల్లో ఉద్యోగాలు
- వెయ్యెకరాల ఫామ్‌హౌజ్‌తో పేదలకు టోపీ
- కెటిఆర్‌కు వందెకరాల్లో జన్వాడ ఫామ్ హౌజ్
- చెప్పులు లేని వారంతా ఎమ్మెల్యేలు, మంత్రులు అయ్యారు
- ఎర్రబెల్లికి ఉన్న అర్హతల్లా కెసిఆర్‌తో చుట్టరికమే
- ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రచారంలో నిప్పులు చెరిగిన రేవంత్ రెడ్డి



2 లో

## బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలది భూకబ్జాలు, అవినీతి లొల్లి

కరీంనగర్,నవంబర్14 (మరో ఉదయం న్యూస్):



బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలది భూకబ్జాలు, అవినీతి లొల్లి అని బీజేపీ ఎంపీ బండి సంజయ్ అన్నారు. ఇసుక కుప్పలు కన్పిస్తే బీఆర్ఎస్ నేతలు డబ్బులు వసూలు చేస్తున్నారని... ఖాళీ జాగాలు కన్పిస్తే కబ్జాలు చేస్తున్నారన్నారు. యువతను మంత్రి గంగుల కమలాకర్ గంజాయి మత్తులో ముంచుతున్నారన్నారు. బీఆర్ఎస్ నేతలు గల్లీలో తిరుగుతుంటే జనమే నిలదీస్తున్నారన్నారు. ఓట్ల కోసం ఓటుకు రూ.10 వేలు పంచేందుకు సిద్ధమయ్యాడని బండి సంజయ్ పేర్కొన్నారు. లక్ష సెల్ ఫోన్లు పంచేందుకు గంగుల కమలాకర్ సిద్ధమయ్యాడని పేర్కొన్నారు. గంగుల ఓటమి ఖాయమని కేసీఆర్‌కు ఎప్పుడో తెలుసన్నారు. అందుకే ఒవైసీ వద్ద మోకరిల్లి పచ్చజెండా పట్టుకున్నాడన్నారు. భూకబ్జాలు తప్ప కాంగ్రెస్ చేసిందేమిటని బండి సంజయ్ ప్రశ్నించారు. మందికి పుట్టిన పిల్లలను తమ పిల్లలుగా చెప్పుకునే రకం గంగుల అని విమర్శించారు. గంగుల కమలాకర్ మళ్లీ గెలిస్తే జీతాలు, ఫించన్లు రావన్నారు. మా అత్త చనిపోయిందని ఇంటికొస్తే కేసీఆర్, గంగుల కుట్ర చేసి తనను జైలుకు పంపారని బండి సంజయ్ తెలిపారు.

## తెలంగాణ బరిలో 2898 మంది అభ్యర్థులు

2

-నేడు ఉపసంహరణకు ఆఖరు రోజు

-రాష్ట్రవ్యాప్తంగా 606 నామినేషన్ల తిరస్కరణ

## ప్రజాస్వామ్యంలో ఓటు. ఒక ఆయుధం

పాలకుర్తి,నవంబర్14 (మరో ఉదయం న్యూస్):

ప్రజాస్వామ్యంలో ఒకే ఒక్క ఆయుధం ఓటు.. అది మీ తలరాతను మారుస్తది అని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. మంచి అభ్యర్థులకు ఓటు వేయకపోతే వచ్చే ఐదేండ్లు శిక్ష అనుభవించాల్సి వస్తది. మనం వేసే ఓటు మన రాష్ట్రం, నియోజకవర్గం, కుటుంబం యొక్క భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది. ఆలవోకగా, నాలుగు డబ్బులు, రెండు సీసాలు ఇచ్చిండని ప్రలోభాలకు గురై ఓటు వేయొద్దు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు కూర్చుని

మిగతా 2 లో



మార్పు కోసం ...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## తెలంగాణలో బిజెపి సైంధవపాత్ర !

కర్నాటకలో బిజెపి వ్యూహం బెడిసింది. అక్కడ ప్రజల ముందు బిజెపి పప్పులు ఉడకలేదు. కాంగ్రెస్ ఏదో వెలగబెడుతుందన్న నమ్మకం లేకపోయినా...ముందు బిజెపిని తరిమేయాలన్న కసితో ప్రజలు ఓటేసారు. ఎందుకంటే విపక్ష నేతలపై దాడులు, కేసులు ఇలా ఎన్నో రకాల వేధింపులు చేశారు. డికె శివకుమార్‌పై కేసులే ఇందుకు నిదర్శనం. రాజకీయ అవినీతిని చెండాడాల్సి వస్తే గట్టి చర్యలు తీసుకోవాలి. నిగ్గదీసి వారిని బోనులో నిలబెట్టాలి. కేవలం వేధింపులు కాకుండా పక్కా చర్యలకు పూనుకుని ఉంటే ప్రజలు హర్షిస్తారు. ఈ దేశంలో రాజకీయ అవినీతి, కార్పోరేట్ అక్రమాలు కలసిపోయి రాజ్యమేలుతున్నాయి. బిజెపి చేస్తున్న లేదా చేయిస్తున్న దాడులు కూడా అలాగే బెదరింపు వ్యవహారాలుగా మారాయి. తాజాగా తెలంగాణలో కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఐటి దాడులు కూడా ఇదే కోవలోకి వస్తాయి. ఎవరి ప్రోత్సాహం, ప్రోద్బలంతో ఈ దాడులు చేశారన్నది స్వయంగా పొంగులేటే వెల్లడించారు. విషయమేమంటే బిజెపి చేస్తున్న రాజకీయాలు రానురాను ఏవగింపు కలిగించేవిగా ఉన్నాయి. బిజెపిని అధికారంలోకి తీసుకుని వస్తామన్న బిజెపి మాటలు కాస్తా పక్కదారి పట్టాయి. వ్యవహారం చూస్తుంటే బిజెపి వేస్తున్న ప్రతి అడుగూ.. బిఆర్ఎస్ అధికారం జారిపోకుండా, కాంగ్రెస్ గెలవకుండా చేస్తున్న ప్రయత్నాలుగానే ఉన్నాయి. ప్రజలు, రాజకీయ నాయకులు, విశ్లేషకులు చేస్తున్నట్లుగానే ఉన్నాయి. ఇకపోతే ఎన్నికలకు ముందు బండి సంజయ్‌ను మార్చడంపై అందరూ ముక్కున వేలేసుకున్నారు. స్పీడ్‌గా నడుస్తున్న బండిని వదలడంపై వచ్చిన విమర్శలకు నేటికీ బిజెపి నాయకత్వం వద్ద సమాధానం లేదు. పార్టీని గాడిలో పెట్టి పరుగులు తీయిస్తున్న బండి సంజయ్‌ను తొలగించడం అన్నది ఎవరి వ్యూహాలక చిక్కడం లేదు. కానీ మొత్తంగా ఇప్పుడు అర్థమయ్యిందల్లా పరోక్షంగా బిఆర్ఎస్‌ను అధికారంలో కొనసాగించడం లేదా..బిజెపి మద్దతుతో ప్రభుత్వం ఏర్పడేలా ప్లాన్ చేస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే అసలు విషయాన్ని వదిలేసి ఇప్పుడు బిసి సిఎం అంటూ చేస్తున్న ప్రకటనపై ప్రజలు చర్చించకుంటున్నారు. ఇంత దౌర్భాగ్యమా అని అనుకుంటున్నారు. బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించినా.. ఎస్సీ వర్గీకరణపై సాక్షాత్తూ ప్రధాని మోదీ నర్మగర్భంగా హామీ ఇచ్చినా ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం చేస్తున్నా కూడా ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. అయితే ఈ అంశాల ఆధారంగా కొంతమేర కాంగ్రెస్‌కు నష్టం కలుగుతుందని మాత్రం ప్రతి ఒక్కరూ అంచనా వేస్తున్నారు. ఇలా జరగాలని కూడా బిజెపి కోరుకుంటుందా అన్నదే అనుమనం కలుగుతోంది. అయితే పక్కాగా అధికారంలోకి రావాలన్న విషయంలో బీజేపీ నాయకత్వం విఫలమైందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయమని, కేసీఆర్ సర్కారును గద్దె దించుతామని చెబుతున్న బీజేపీ నాయకతులు కార్యాచరణలో ఆ తెగువను చూపడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. బీజేపీని గెలిపిస్తే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించే విషయాన్ని జనంలోకి తీసుకెళ్లడంలో బీజేపీ విఫలమైందనే విమర్శలు కూడా వెల్లువెత్తతున్నాయి. 112 ఉపకులాలకు చెందిన బీసీ ఓటర్లున్నారు. రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో బీసీలే ఎక్కువ ఈ సామాజివర్గాన్ని ఆకట్టుకుంటే సీఎం సీటు వస్తుందనేది అందరికీ తెలుసు. బీజేపీ కేంద్ర నాయకత్వం కూడా ఇదే ఉద్దేశంతో బీసీ సీఎం నినాదాన్ని తెరమీదకు తెచ్చినా ఇక్కడ సీరియస్‌గా ఈ విషయంలో బిజెపికి చిత్తశుద్ధి లేదన్నది మాత్రం సుస్పష్టం. ఈ విషయాన్ని గాలికొదిలేశారనే విమర్శలున్నాయి. మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసేలా రాష్ట్ర నాయకత్వం ప్రచారం చేయడం లేదనే విమర్శలొస్తున్నాయి. దీనిపై ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపోతే ఎప్పుడూ పెద్దగా ఆసక్తి చూపని బిజెపి ఎన్నికల ముందు డ్రామాకు తెరతీసింది. ఎస్సీ వర్గీకరణ కోసం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నిర్వహించగా.. ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కావడమే గాకుండా...ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇదంతా కూడా ఎస్సీల్లో ఓ వర్గాన్ని కాంగ్రెస్‌కు దూరం చేసే ఎత్తుగడగానే ఉంది. ఇంకా లోతుగా పరిశీలిస్తే బిజెపి ఎత్తుగడలన్నీ బిఆర్ఎస్ సూచనల మేరకే జరుగుతున్నాయని అర్థం అవుతోంది. కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి రాకుండా సైంధవపాత్ర పోషిస్తుందని అర్థం అవుతోంది. ఎస్సీల్లో మాదిగ ఉపకులాలకు చెందిన వారే ఎక్కువంగా ఉన్నారు. వర్గీకరణ కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా పోరాటం సాగుతోంది. ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మాదిగలకు జరుగుతున్న అన్యాయానికి ముగింపు పలకడానికి త్వరలోనే ఎస్సీ వర్గీకరణపై కమిటీని ఏర్పాటు చేసి, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 30 ఏండ్లుగా సాగుతున్న మాదిగల పోరాటంలో తాను తోడుగా ఉంటానని, మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఒక సహాయకుడిగా పనిచేస్తానని ఆయన చెప్పారు. ఇదంతా కూడా ఎన్నికలకు ముందు జరిగిన తతంగమని మరచిపోరాదు. ఒకదాని వెనక ఒకటిగా బిజెపి అనుసరిస్తున్న వ్యూహాలన్నీ, చేస్తున్న ప్రకటనలన్నీ కేవలం బిఆర్ఎస్ అధికారన్ని పదిలం చేసేవిగా ఉన్నాయి. దశాబ్దాల ఉద్యమం,యువకుల ప్రాణ త్యాగాలతో తెలంగాణ ఏర్పడితే..పదేండ్లు పాలన సాగించిన బీఆర్ఎస్ మాత్రం అన్నివర్గాల ప్రజలను మోసంచేసిందన్న ఆరోపణలున్నాయి. కెసిఆర్ నిరంకుశ విధానాలపై ప్రజలు ఆందోళనలో ఉన్నారు. కెసిఆర్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్న భావన కనినిస్తోంది. తెలంగాణ గౌరవాన్ని, అస్థిత్వాన్ని బీఆర్ఎస్ సర్కారు కాపాడలేకపోయింది. తెలంగాణలో ఓ నిరంకుశ ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు ప్రజలు పోరాడుతున్న తరుణంలో బిజెపి సైంధవ పాత్ర పోషించడం ద్వారా చరిత్రలో ఓ మచ్చను మిగల్చబోతోంది.........................

# భీకర పోరు

మొదటి పేజీ తరువాయి


**గాజా,నవంబర్14 (మరో ఉదయం న్యూస్):**

గాజాపై హమాస్ పట్టు కోల్పోయిందని ప్రకటించిన ఇజ్రాయెల్.. అతిపెద్ద ఆసుపత్రి అయిన అల్-షిఫాపై పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ ఆసుపత్రిలోకి ప్రవేశించేందుకు నెతన్యాహు సైన్యం ప్రయత్నిస్తుండగా హమాస్ మిలిటెంట్లు అడ్డుకుంటున్నారు. ఈ ఆసుపత్రే కేంద్రంగా ఇప్పుడు భీకర పోరు జరుగుతోంది. అల్-షిఫా ఆసుపత్రి సొరంగాల్లో హమాస్ మిలిటెంట్లు నక్కి ఉన్నారని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. అయితే దాడులు ఇలాగే కొనసాగితే అల్ షిఫా ఆసుపత్రి శ్మశానంలా మారిపోయే ప్రమాదం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) హెచ్చరించింది. ఆసుపత్రిలో దాదాపు 600 మృతదేహాలు ఉన్నాయని.. వాటిని ఖననం చేసే అవకాశం కుడా లేదని %ఔనూ% ఆవేదన వ్యక్తం చేసింది. గాజాలోని అతిపెద్ద ఆసుపత్రి అల్-షిఫా కేంద్రంగా ఇజ్రాయెల్ దళాలకు, హమాస్ మిలిటెంట్లకు మధ్య భీకర పోరు సాగుతోంది. ఆసుపత్రి గేటు బయట తీవ్ర ఘర్షణ జరుగుతుండగా.. లోపల విద్యుత్ సరాఫరా లేక చీకట్లోనే రోగులు, శిశువులు చనిపోయే ప్రమాదం పొంచి ఉంది. శిశువులను, ఇతరులను తరలించేందుకు అవకాశమిస్తున్నామని ఇజ్రాయెల్ చెబుతున్నా.. అదంతా ఒట్టిదేనని గాజాలోని ఆరోగ్య శాఖ అధికారులు అంటున్నారు. మరోవైపు, గాజా స్ట్రిప్‌పై హమాస్ పట్టు కోల్పోయిందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గల్లాంత్ ప్రకటించారు. ఉగ్రవాదులంతా దక్షిణ గాజా వైపు పారిపోతున్నారని తెలిపారు. ప్రజలంతా హమాస్ స్థావరాలను ఆక్రమిస్తున్నారని గాజా ప్రజలకు అక్కడి ప్రభుత్వంపై ఏ మాత్రం నమ్మకం లేదని వెల్లడించారు. అయితే, గాజాపై హమాస్ పట్టు కోల్పోయిందని నిరూపించడానికి ఆయన ఎలాంటి ఆధారాలను బయటపెట్టలేదు. మరోవైపు అల్? షిఫా ఆసుపత్రి వద్ద పరిస్థితిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. అల్-షిఫా ఆసుపత్రిని శ్మశానవాటికగా అభివర్ణించింది. ఆసుపత్రి చుట్టూ మృతదేహాలు ఉన్నాయని.. వాటిని ఖననం చేయలేకపోతున్నారని.. మార్చురీకి కూడా తరలించలేకపోతున్నారని ప్రతినిధి క్రిస్టియన్? లిండ్‌మీర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి ఇక సాధారణంగా వైద్య సేవలు అందించలేదని.. ఇప్పటికే అది దాదాపుగా స్మశానంలా మారిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, ప్రస్తుతం అల్-షిఫా ఆసుపత్రిలో 1500 మంది రోగులున్నారు. మరో 1500 మంది వైద్య సిబ్బంది, 20 వేల మంది వరకు శరణార్థులు ఉన్నారని లిండ్‌మీర్ వెల్లడించారు. గాజాలోని అతిపెద్ద ఆసుపత్రి అల్-షిఫా పరిసర ప్రాంతాల్లో చెల్లాచెదురుగా పడి ఉన్న మృతదేహాలను తరలించేందుకు, ఖననం చేసేందుకు అవకాశం లేకపోవడం అవి కుళ్లిపోతున్నాయని.. ఆ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. కుళ్లిపోయిన మృతదేహాలను ఖననం చేయడానికి ఆసుపత్రి నుంచి బయటకు వెళ్లేందుకు ఇజ్రాయెల్ సైన్యం ఇప్పటికీ అనుమతి ఇవ్వలేదని ఆసుపత్రిలోని డాక్టర్ మొహమ్మద్ అబు సెల్మియా వెల్లడించారు. కుక్కలు ఆసుపత్రి పరిసరాల్లోకి ప్రవేశించి మృతదేహాలను పీక్కు తింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అల్?-షిఫా ఆసుపత్రికి కొన్ని రోజులుగా విద్యుత్, నీళ్ల సదుపాయం కూడా లేదని.. బయట కాల్పులు, బాంబుల మోతలతో పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని వైద్యులు వాపోయారు. అల్?-షిఫా ఆసుపత్రి కేంద్రంగా కొనసాగుతున్న పరస్పర దాడులపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. అల్?-షిఫా ఆసుపత్రిని తప్పనిసరిగా రక్షించాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్ దళాలు ఎలాంటి తీవ్ర చర్యలు తీసుకోబోవని ఆశిస్తున్నట్లు బైడెన్ అన్నారు. అత్యవసర వైద్య సాయం చేసేందుకు అమెరికా ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

# ప్రజాస్వామ్యంలో ఓటు. ఒక ఆయుధం

మొదటి పేజీ తరువాయి



ఎలక్షన్లు అనగానే సీటీలు, డప్పులు, అబద్దాలు, అభాండాలు, ఆరోపణలు, గోల్ మాల్, పిచ్చి పిచ్చి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎలక్షన్లు చాలాసార్లు వచ్చాయి. చాల మందిని గెలిపించారు. ఇక ఈ 30న ఓట్లు పడుతాయి. 3న లెక్కిస్తారు. అక్కడికి కథ అయిపోతది. ఎన్నికలు వచ్చినప్పుడు పార్టీకి ఒకరు నిలబడుతారు. తప్పకుండా మీరు నిలబడ్డ వ్యక్తుల మంచి చెడ్డా, వాళ్ల ఆలోచన, ఏం పనులు చేస్తారు అని ఆలోచించాలి. అభ్యర్థుల గుణగణాలు చూడాలి. వీటన్నింటి కంటే ముఖ్యమైంది ఒకటి ఉంటది. ఓట్ల కౌంటింగ్ కాగానే అయిపోదు. ఇక్కడ గెలిచే అభ్యర్థి యొక్క రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడుతుంది. ఆ ప్రభుత్వం మంచిదైతే వచ్చే ఐదేండ్లు మంచి జరుగుతది. మంచి ప్రభుత్వం ఏర్పడకపోతే.. ఆగమైపోతం అని కేసీఆర్ అన్నారు. అభ్యర్థుల గురించి మాత్రమే కాదు.. వారి వెనుకున్న పార్టీల గురించి ఆలోచించాలి. నడవడిక చూడాలి. వారికి అధికారం ఇస్తే ఏం చేశారు..? ఏం చేస్తారు..? అనేది చూడాలి. బీఆర్ఎస్ మీ కండ్ల ముందరనే పుట్టిన పార్టీ. తెలంగాణ హక్కులు, ప్రజలను కాపాడడం కోసం పుట్టింది. కాంగ్రెస్, బీజేపీ చరిత్ర మీకు తెలుసు. ఈ పదేండ్లు బీఆర్ఎస్ ఏం చేసింది. గతంలో అధికారంలో ఉండి 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఏం చేసిందనేది విచారించాలి అని కేసీఆర్ సూచించారు. పదేండ్ల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. ఈ పదేండ్లలో పాలకుర్తిలో ఎంతో మార్పు వచ్చింది. పాలకుర్తి నుంచి వేలాది మంది వలస పోయారు. ఇప్పుడు వేరే రాష్ట్రం నుంచి వచ్చి వరినాట్లు వేస్తున్నారు. ఇవన్నీ బేరీజు వేయాలి. కాంగ్రెస్ ఎందుకు ఈ పని చేయలేదు. ఉద్యమ సమయంలో చాలాసార్లు పాలకుర్తికి వచ్చాను. నాడు ఎస్సారెస్పీ కాల్వల్లో గడ్డి చెట్లు మొలిచి కూలిపోయి ఉండే. నీళ్లు వస్తాయనే ఆశ లేకుండే. దేవాదుల పూర్తి చేసి కాళేశ్వరం కట్టి నీళ్లు తీసుకువస్తే ఇవాళ లక్షా 30 వేల ఎకరాలకు నీళ్లు పారుతున్నాయి. మంచిగా బతుకుతున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# తెలంగాణ బరిలో 2898 మంది అభ్యర్థులు


నామినేషన్ల పరిశీలన తర్వాత అసెంబ్లీ ఎన్నికల పోరులో 2898 మంది అభ్యర్థులు మిగిలారు. సోమవారం జరిగిన వెరిఫికేషన్?లో రాష్ట్రవ్యాప్తంగా 606 నామినేషన్లను తిరస్కరించారు. ఇదిలా ఉండగా.. అత్యధికంగా గజ్వేల్?లో 114 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. రేపు నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తైన తరువాత చివరగా బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్యపై స్పష్టత రానుంది. గులాబీ బాస్ కేసీఆర్ పోటీచేస్తున్న గజ్వేల్?లో అత్యధికంగా 114 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. మేడ్చల్?లో 67, కామారెడ్డిలో 58 మంది, ఎల్బీ నగర్?లో 50 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. రేవంత్ రెడ్డి పోటీచేస్తున్న కొడంగల్?లో 15 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా.. నారాయణపేటలో అత్యల్పంగా కేవలం 7 మందే బరిలో ఉన్నారు. బాల్కొండ నుంచి తొమ్మిది మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కాగా.. నామినేషన్ల ఉపసంహరణకు బుధవారం (రేపు) మధ్యాహ్నం వరకు గడువు ఉంది. రేపు కొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులు, రెబల్స్ కూడా నామినేషన్లు ఉపసంహరించుకుంటే.. పోటీలో ఉన్న వారి సంఖ్య ఇంకా తగ్గుతుంది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు 4,798 మంది నామినేషన్లు వేయగా.. తాజాగా వాటిలో 606 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. హుజూరాబాద్?లో ఈటల రాజేందర్? భార్య జమున, కోరుట్లలో ఎమ్మెల్యే విద్యాసాగర్?రావు, నాగార్జునసాగర్?లో మాజీ మంత్రి జానారెడ్డి, మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్? వేసిన నామినేషన్లను ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఆ వివరాలను ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. శాసనసభ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం.. ఒక్కో అభ్యర్థి రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు మించి పోటీ చేయకూడదు. అలాగే నాలుగు సెట్లకు మించి నామినేషన్లు దాఖలు చేయరాదు. కానీ ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు మాత్రం రెండు కన్నా ఎక్కువ స్థానాల్లో నామినేషన్లు దాఖలు చేశారు. ఖమ్మం బీఆర్?ఎస్? అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్?కుమార్? సమర్పించిన అఫిడవిట్? నిబంధనల మేరకు లేవంటూ.. వారం రోజుల క్రితం కాంగ్రెస్? లేవనెత్తిన అభ్యంతరాలను ఈసీ అధికారులు తిరస్కరించారు. దేవరకద్రలో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మధుసూదన్‌రెడ్డికి రెండు నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉందంటూ బీఆర్?ఎస్?(%దీ=వా ్ఖుతీఎ%) అభ్యంతరం తెలిపింది. అయితే రెండో ఓటు రద్దు చేయాలంటూ ఆయన ఈసీకి దరఖాస్తు చేయడంతో.. నామినేషన్?ను అధికారులు ఆమోద ముద్ర వేశారు. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినికి మూడు వేర్వేరు చిరునామాలు ఉన్నాయంటూ బీఆర్?ఎస్? ప్రతినిధులు అభ్యంతరం తెలిపగా.. ఎన్నికల నిబంధనల మేరకు అలా చిరునామాలు ఉండవచ్చని ఈసీ వచ్చిన అభ్యంతరాలను రిజెక్టు చేసింది. అలాగే అలంపూర్ బీఆర్?ఎస్? అభ్యర్థి విజయుడు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగానికి రాజీనామా చేయకుండానే నామినేషన్ వేశారన్న అభ్యంతరాలనూ అధికారులు పరిగణనలోకి తీసుకోలేదు. రాష్ట్రవ్యాప్తంగా బీఎస్పీకి చెందిన 8 మంది అభ్యర్థుల నామినేషన్లను కొన్ని కారణాలతో ఈసీ తిరస్కరించింది.

# వెయ్యెకరాల ఫామ్‌హౌజ్‌తో పేదలకు టోపీ

మొదటి పేజీ తరువాయి

**వరంగల్,నవంబర్14 (మరో ఉదయం న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కల్వకుంట్ల కుటుంబం ట్రాన్స్‌ఫార్మర్లు పేలి పోతాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.లక్షలకోట్ల అవినీతిని కక్కిస్తామని, భూదోపిడీని బట్టబయలు చేస్తామని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన ప్రచారంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్ ఫ్యామిలీ కేటీఆర్, హరీష్ రావు, కవిత, సంతోష్ ల కరెంట్ ఊడగొడుతం అన్నారు. మంగళవారం నాడు వర్ధన్నపేట విజయభేరి సభ నిర్వహించారు. ఈ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ముందు చెప్పులు గతి లేని వ్యక్తులు ఎమ్మెల్యేలు, మంత్రులు అయ్యారు. ల్యాండ్ పూలింగ్‌తో పేదల భూములు లాక్కునే ప్రయత్నం చేశారు. అడ్డుకోబోతే పోలీస్ బూట్లతో తన్నించారు. ల్యాండ్ పూలింగ్ జీవో రద్దు చేయలేదు. ఎన్నికలు వస్తున్నాయని తాత్కాలికంగా పక్కన పెట్టారు. ల్యాండ్ పూలింగ్ జీవో రైతుల మెడ మీద కత్తిలా ఉంది. కాకతీయ యూనివర్సిటీ సాక్షిగా విద్యార్థులు త్యాగం చేస్తే ఇప్పుడు వాళ్లను అణచివేస్తున్నారు. కేసీఆర్ మూడోసారి అవకాశం ఇవ్వాలని అడుగుతున్నాడు. కేసీఆర్ మనవడికి కూడా పదవి కావాలని చూస్తున్నాడు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్ష కోట్లు దిగమింగాడు. తెలంగాణ రైతులను, మీడియాను తీసుకొని కాళేశ్వరం వెళ్దాం. ఇసుక కదిలితే బ్యారేజ్ వంగుతదా... బుద్దున్నోడు ఇసుక మీద బ్యారేజ్ కడతాడా.. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తానన్న సన్నాసి, ఎంత మందికి ఇచ్చావు. వెయ్యి ఎకరాల ఫార్మ్ హౌస్ కట్టుకున్నావని అంటూ విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో పది ఎకరాల గడీని కట్టుకున్నాడు. ఇంటికో ఉద్యోగం అని ప్రజలను మోసం చేసి తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నాడు. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు నెల ప్రారంభంలో జీతం ఇచ్చాము. 20వ తేదీ వచ్చినా జీతాలు ఇయ్యలేని దుస్థితికి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి తెచ్చాడు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత, ఎర్రబెల్లి దయాకర్‌రావు కరెంట్ తీసేస్తా. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే దొర దగ్గర బానిసలుగా పడిఉంటారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మీకోసం ప్రశ్నిస్తారు. హామీ ఇచ్చి తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. 6 గ్యారెంటీలు ఇప్పుడు హామీ ఇస్తున్నాం, వచ్చే నెలలో అమలు చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ఎన్నికలు ఆషామాషీ ఎన్నికలు కాదని, ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ ఎవడిపాలైంది, ఇప్పుడు ఎవడేలుతున్నడు అని ప్రశ్నించారు. ల్యాండ్ పూలింగ్ పేరుతో భూములు గుంజుకున్న వ్యక్తి ఇక్కడి ఎమ్మెల్యే, అదేమని ప్రశ్నించిన వారిని పోలీస్ బూటు కాలితో తన్నించిన వ్యక్తి అరూరి రమేష్ అని పేర్కొన్నారు. ఎన్నికలు వస్తున్నాయనే ల్యాండ్ పూలింగ్ జీవోను తాత్కాలికంగా ఆపారని రేవంత్ రెడ్డి చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాలు అని తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చెప్పిండు. కానీ కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు (ఐజ్జీ÷బఠలిజీసజీప ఒతౌబి ఎససతిణజీబితినీని ఖసనీతీఇబి) పూర్తి కాకముందే మేడిగడ్డ కుంగింది, అన్నారం పగిలింది.. సిందిళ్లకు దిక్కులేదు అని బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. లక్ష కోట్లు దిగమింగి పేక మేడలు కట్టిండు. బుద్ధి ఉన్నవాడు ఎవడైనా ఇసుకపై బ్యారేజీ కడతాడా అని కేసీఆర్ ను నిలదీశారు. నిజంగా ప్రమాదంతోనే ప్రాజెక్టు కూలితే.. ప్రజలకు ఎందుకు చూపించడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. మళ్లీ ఓట్లు వేసి బీఆరెస్ ను గెలిపిస్తే ఆ జీవోనే మీ మెడ మీద కత్తిగా మారి వేలాడుతుంది. స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి కోసం తెలంగాణ తెచ్చుకున్నం. త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ దొర కాళ్ల కింద నలిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వంద గదులతో గడీని నిర్మించుకుండని రేవంత్ రెడ్డి ఆరోపించారు. జన్వాడలో 100 ఎకరాలలో కోట్లు ఖర్చు పెట్టి కేటీఆర్ ఒక గడీని కట్టుకున్నారు. కానీ ధనిక



రాష్ట్రంలో ప్రతీనెలా మొదటి తారీఖు జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ అంటుండు.. కాంగ్రెస్ రాగానే కేసీఆర్, కేటీఆర్, హరీష్, సంతోష్, దయాకర్ రావు, కవిత రావు ల కరెంట్ ఊడగొడుతం అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ రాగానే.. కేసీఆర్ మీ మోటర్లు కాలుతాయ్, మీ ట్రాన్స్ఫార్మర్స్ పేలుతాయ్ అంటూ హెచ్చరించారు. చదువురాని దయాకర్ కేసీఆర్ చుట్టం అనే ఒక్క అర్హతతో మంత్రి అయిండని విమర్శించారు. ఈ ఎన్నికలు పోలీసులు దొంగల మధ్య జరుగుతున్న ఎన్నికలు అని, మీరు ఎవరివైపు ఉంటారో తేల్చుకోండి అని ప్రజలకు రేవంత్ రెడ్డి సూచించారు. వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. డిప్యూటీ సీఎంలుగా చేసి ఉద్యోగం ఊడగొట్టుకున్నారు! అలాగే స్టేషన్ ఘనపూర్ లో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒక ఆడబిడ్డ ఇక్కడ పోటీ చేస్తుంటే రాజయ్య, శ్రీహరి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. రాజయ్య, శ్రీహరి గురించి నేను కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకరి గురించి మరొకరు ఇప్పటికే నిజాలు బయటపెట్టారంటూ సెటైర్లు వేశారు. ఇద్దరూ ఉప ముఖ్యమంత్రిగా పని చేసి ఉద్యోగం ఊడగొట్టుకున్నోళ్లేనని.. సీఎం కేసీఆర్ కే వీళ్లపై నమ్మకం లేదు. ఇంక ప్రజలు ఎలా నమ్ముతారని అడిగారు. కేసీఆర్ ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదు. బీఆరెస్ ఆరుగురు మహిళలకు టికెట్లు ఇస్తే.. కాంగ్రెస్ 12 మంది మహిళలకు టికెట్లు ఇచ్చిందన్నారు రేవంత్. సర్పంచులు బిల్లులు రాక ఆత్మహత్య చేసుకుంటుంటే.. మంత్రి దయాకర్ రావు వాళ్లను ఖాళీ సీసాలు అమ్ముకోమంటారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు న్యాయం జరుగుతుంది.. నిరుద్యోగ యువతి ప్రవల్లిక ఆత్మహత్య చేసుకుంటే.. ఈ ప్రభుత్వం ఆ కుటుంబం పరువును బజారుకీడ్చిందన్నారు. వంద తప్పులు పూర్తయ్యాక శిశుపాలుడి శిరచ్ఛేదనం జరిగిందని, పాపాల భైరవుడు కేసీఆర్ వంద తప్పులు పూర్తయ్యాయని.. ఈ ఎన్నికల్లో శిరచ్ఛేదనం జరగాల్సిందే.. బీఆరెస్ ప్రభుత్వం నేల కూలాల్సిందే అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. స్టేషన్ ఘనపూర్ లో ఇందిరమ్మను 25వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు.

మార్పు కోసం ... మరో ఉదయం

# ప్రతి అడుగు భీమ్ భరత్ వెనుకే!





**-కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా స్వచ్ఛందంగా తరలి వస్తున్న చేవెళ్ల ప్రజానీకం.**

**-మొయినాబాద్ మండల పలు గ్రామాల్లో భీమ్ భరత్ కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం,**

**-ప్రతి ఒక్కరికి సమన్యాయం కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి.**

**-పామెన భీమ్ భరత్ చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి....**

**చేవెళ్ల, నవంబర్14 (మరో ఉదయం న్యూస్):**

ఈ సందర్భంగా భీమ్ భారత్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సమన్యాయం తగ్గాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే తప్ప ఇంకా ఏ ప్రభుత్వంతో సాధ్యం కాదన్నారు స్వచ్ఛందంగా ప్రజలకు ప్రజలే కాంగ్రెస్ పార్టీ ప్రచారం వైపు అడుగులు అడుగు వేస్తూ వారి పయనం సాగిస్తున్నారు గత పది సంవత్సరాలుగా వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రెండు మార్లు చేవెళ్ల నియోజకవర్గం ఆయనకి ఎమ్మెల్యేగా చేసిన కాల యాదయ్య తీరును చూసి ప్రజలు విరక్తి చెందారని స్వచ్ఛందంగా చేవెళ్ల ప్రజలే కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని గుర్తు చేశారు

చేవెళ్ల ముద్దుబిడ్డ , కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ వెనుకే చేవెళ్ల ప్రజానీకం నడుస్తుంది.

ఈ క్రమం లో ప్రతి పల్లె, ప్రతి వీధిలో గెలుపే లక్ష్యంగా భీమ్ భరత్ అడుగులో అడుగులు వేస్తూ జన సునామీలా దూసుకెళ్తున్న వైనం ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తున్నా యి. ఒక పక్క అధికార దర్పం తో, డబ్బు సంచులతో, ప్రజలను మద్యం మత్తులో ముంచి , ఆ మైకం దిగెలోపు ఏమార్చి తిరిగి అధికారం లోకి రావాలన్న బీజేపీ, బి ఆర్ ఎస్, అభ్యర్థుల ఆశలను అడియాశలు అయ్యాయి. ఉద్యమ నేపథ్యం ఉండి , నిత్యం ప్రజా సమస్యల పై పోరాడుతూ తమలో ఒకడిగా ఉన్న తమ అభిమాన నేత భీమ్ భరత్ రాకతో చతన్యం చెందిన చేవెళ్ల ప్రజలు, అటు కేంద్రం, ఇటు రాష్ట్ర0 లో అధికారం అనుభవిస్తూ తిరిగి మల్లోకసారి ప్రజలని మోసం చేసి అధికారం కోసం చేసే కుట్రలను తిప్పి కొట్టి ఈసారి కాంగ్రెస్ ను భారీ మెజార్టీ తో గెలిపించడానికి ఇప్పటికే స్థిర నిర్ణయం తీసుకున్నారు .

ఈ క్రమం లో ప్రతి రైతు, మోసపోయిన నిరుద్యోగ యువత , వృద్ధులు ఇలా అణగారిన ప్రతి ఒక్కరూ తమ ఆశలన్నీ భీమ్ భరత్ పై పెట్టుకొని స్వచ్ఛందంగా ముందుకు కదిలారు, ఈ ప్రచార యుద్ధం లో తనతో నడుస్తున్న ప్రతి ఒక్కరి ఆశలను నెరవేర్చి సుపరిపాలన అందించడమే తన ఆశయమని కాంగ్రెస్ అభ్యర్థి, బడిగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భీమ్ భరత్ ప్రజలకు హామీ ఇచ్చారు. చేవెళ్ల ముద్దుబిడ్డ , కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ వెనుకే చేవెళ్ల ప్రజానీకం నడుస్తుంది. ఈ క్రమం లో ప్రతి పల్లె, ప్రతి వీధిలో గెలుపే లక్ష్యంగా భీమ్ భరత్ అడుగులో అడుగులు వేస్తూ జన సునామీలా దూసుకెళ్తున్న వైనం ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తున్నా యి. ఒక పక్క అధికార దర్పం తో, డబ్బు సంచులతో, ప్రజలను మద్యం మత్తులో ముంచి , ఆ మైకం దిగెలోపు ఏమార్చి తిరిగి అధికారం లోకి రావాలన్న బీజేపీ, బి ఆర్ ఎస్, అభ్యర్థుల ఆశలను అడియాశలు అయ్యాయి. ఉద్యమ నేపథ్యం ఉండి , నిత్యం ప్రజా సమస్యల పై పోరాడుతూ తమలో ఒకడిగా ఉన్న తమ అభిమాన నేత భీమ్ భరత్ రాకతో చతన్యం చెందిన చేవెళ్ల ప్రజలు, అటు కేంద్రం, ఇటు రాష్ట్ర0 లో అధికారం అనుభవిస్తూ తిరిగి మల్లోకసారి ప్రజలని మోసం చేసి అధికారం కోసం చేసే కుట్రలను తిప్పి కొట్టి ఈసారి కాంగ్రెస్ ను భారీ మెజార్టీ తో గెలిపించడానికి ఇప్పటికే స్థిర నిర్ణయం తీసుకున్నారు .

ఈ క్రమం లో ప్రతి రైతు, మోసపోయిన నిరుద్యోగ యువత , వృద్ధులు ఇలా అణగారిన ప్రతి ఒక్కరూ తమ ఆశలన్నీ భీమ్ భరత్ పై పెట్టుకొని స్వచ్ఛందంగా ముందుకు కదిలారు,

ఈ ప్రచార యుద్ధం లో తనతో నడుస్తున్న ప్రతి ఒక్కరి ఆశలను నెరవేర్చి సుపరిపాలన అందించడమే తన ఆశయమని కాంగ్రెస్ అభ్యర్థి, బడిగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భీమ్ భరత్ ప్రజలకు హామీ ఇచ్చారు.

# కుత్బుల్లాపూర్ లో కాంగ్రెస్ జోరు





**కుత్బుల్లాపూర్: మరో ఉదయం న్యూస్:**

కుత్బుల్లపూర్ నియోజకవర్గంలో కొలను హనుమంత్ రెడ్డికి అనుకూల పవనాలు వీస్తున్నాయి.ప్రచారంలో వ్యూహాత్మకంగా దూసుకుపోతున్నారు.ఇంటింటి ప్రచారం ఓ వైపు, ఇతర పార్టీల నాయకులను,కార్యకర్తలను పార్టీలో చేర్చుకునే కార్యక్రమం మరో వైపు చేపడుతూ ప్రత్యర్థులను పరుగులు పెట్టిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించి నప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలను,నాయకులను కలుస్తూ అందరి మద్దతు కుడగట్టుకునే పనిలో పడ్డారు.అధికార బీఅర్ఎస్ నుంచి నాయకులు ,కార్య కర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యంగా దుందిగల్ మున్సిపల్ నియోజక వర్గంలో బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ సర్కల్ నుంచి మాజీ డిసీసీ అద్యక్షుడు కేఎం ప్రతాప్ ,నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ నుంచి కీలక నేత కొలను శ్రీనివాస్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.దీంతో పార్టీ మరింత బలపడింది.దీనికి తోడు టీడీపీకి అనుకూలమైన ఓ వర్గం కాంగ్రెస్ కు మద్దతు ఇస్తామని చెప్పడంతో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా దూసుకుపోతుంది. బిఆర్ఎస్ నుంచి కెపి వివేకానంద, బీజేపీ నుంచి కూన శ్రీశైలం గౌడ్ లు పోటీ పడుతున్నారు.సెటిలర్ల మద్దతు కూడా గట్టిన వారికే విజయావకాశాలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అరు గ్యారంటీలను ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా తీసుకువెళ్తున్నారు. బీఆర్ఎస్



హయాంలో జరిగిన భూ కబ్జాలపై చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు.

# ఆంధ్రోళ్లు ఢిల్లీ పార్టీలతో కుమ్మక్కై తెలంగాణను మళ్లీ దోచుకునేందుకు సిద్ధం

## : మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్,నవంబర్14 (మరో ఉదయం న్యూస్):**

ఆంధ్రోళ్లు ఢిల్లీ పార్టీలతో కుమ్మక్కై తెలంగాణను మళ్లీ దోచుకునేందుకు సిద్ధమయ్యారని.. ఆంధ్రోళ్లకు మనకు జరిగే యుద్ధమే ఈ ఎన్నిక అని బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. జిల్లాలోని కొత్తపల్లి మండలం మల్కాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించిన మంత్రి గంగుల తాను చేసిన అభివృద్ధి పనులు? తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు వివరించి మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌ను గెలిపిస్తే ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఒక్క రోజు కూడా గ్రామాల ముఖం చూడనటువంటు వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే చేసేదేమీ ఉండదని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ దొంగలకు ఓటు వేసి పవిత్రమైన ఓటును వృధా చేసు కోవద్దన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ చేతుల్లోనే సుభిక్షంగా ఉంటుందని..మోసపోతే గోసపడక తప్పదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు దొంగలు..మోసగాళ్లు అని వారి పట్ల తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. తనకు ఓటు వేసి గెలిపించి ఐదు సంవత్సరాలు సేవ చేసుకొనే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి శ్రీలత, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసరపు శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ గొట్టె జ్యోతి, ఎంపీటీసీ పండుగ లక్ష్మీ నర్సయ్య, బీఆర్ఎస్ నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, ఉప సర్పంచ్ కాసారపు గణేష్ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగాధర లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సృజన మాల్ సమీపంలో చూపరులను విశేషంగా ఆకట్టుకునే విధంగా దేశంలోనే అతి పెద్ద ఎగ్జిబిషన్

**కూకట్ పల్లి నవంబర్14 (మరో ఉదయం న్యూస్):**

పెట్స్ లైవ్ యానిమల్స్ బర్డ్స్ మరియు అండర్ వాటర్ టన్నెల్ జూ ను దేశం లోనే మొట్ట మొదటి సారి 150 రకాల విదేశీ పక్షుల ప్రదర్శన కేపీహెచ్ బి నెక్సస్ మాల్ సమీప గ్రౌండ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్వాహకుడు రాజారెడ్డి మాట్లాడుతూ సువిశాలమయిన ప్రదేశంలో భారీ ఎత్తున ఆస్ట్రిచ్, పైథాన్,వివిధరకాల పక్షులు, అడవి కోళ్లు, వివిధ దేశాల పారేట్లు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. పిల్లలకు ప్రత్యేకంగా అమ్యూజ్మెంట్ పార్క్ జైంట్ వీల్స్, బోటింగ్ తో పాటు చేనేత పట్టు వస్త్రాల స్టాళ్లు వివిధ రాష్ట్రాల రుచికరమయిన వంటకాల స్టాల్స్ ఏర్పాటు చేసినట్టు నిర్వాహకుడు రాజారెడ్డి తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 4గంటల నుండి 10గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు ఆయన తెలిపారు



# తెలంగాణ రాష్ట్రంలో 27 కులాలకు గుర్తింపు లేదు... బండి రమేష్

**కూకట్పల్లి, నవంబర్14 (మరో ఉదయం న్యూస్):**

కూకట్ పల్లి నియోజకవర్గంలో సత్యం శ్రీరంగం కార్యాలయంలో 26 కులాల ఐక్య పోరాట వేదిక అద్యక్షులు ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొని ఈ కార్యక్రమంలో కెసిఆర్ మోసాల చిట్టా 'ఒక కేసీఆర్ 100 అబద్ధాలు' పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ఏనాడు సచివాలయానికి రాని ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ అధికార యంత్రాంగం పూర్తి అలసత్వంతో ప్రజలకు దూరమైందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి కెసిఆర్ రూ.10 లక్షల అప్పు మిగిల్చాడని అన్నారు. కాలేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్ల గంగపాలు చేశాడని అన్నాడు. భూస్వాములకు రైతుబంధు ఇచ్చి వేలకోట్ల రూపాయలు వృధా చేశాడని అన్నారు. కేంద్ర నిధులతో పక్క రాష్ట్రం ఏపీలో సంవత్సరానికి లక్ష చొప్పున తొమ్మిది లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తే తెలంగాణలో మాత్రం 9 ఏళ్లలో కేవలం 50 వేల మందికి డబుల్ ఇండ్లు కేటాయించారని అన్నారు. బీసీ బంధు ద్వారా 6 లక్షల దరఖాస్తులు స్వీకరించి ఒక్కరికి కూడా ఇవ్వకుండా మభ్యపెట్టాడని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ వేసి ఆటంకాలు సృష్టించారన్నారు. ధరణితో పేదలు భూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. బడ్జెట్ కేటాయించిన నిధులు కట్ చేయక విద్యారంగం పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. ఉద్యోగులకిచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతో నిరసనలతో రోడ్డెక్కుతున్నారని అన్నారు.ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ సంఘాలన్నీ కలసికట్టుగా రాష్ట్రమంతా ప్రచారాలు నిర్వహించి సీఎం కెసిఆర్ మోసాలను ప్రజలకు తెలియజేస్తామని, రాష్ట్రానికి ప్రమాదకరమైన బిఆర్ఎస్ పార్టీని ఓడించి బీసీ డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతామని ఆళ్ల రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ పార్టీ కి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.





# కెసిఆర్ మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా మోసం చేశాడు.

**కాంగ్రెస్ పార్టీ తోనే మైనారిటీలకు సరైన న్యాయం దక్కుతుంది,**

**ఎం. ఏ సత్తార్ చేవెళ్ల పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు**

**చేవెళ్ల, నవంబర్14 (మరో ఉదయం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గాని ముస్లిం మైనారిటీలకు సరైన న్యాయం దక్కదని చేవెళ్ల పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం. ఎ సత్తార్ అన్నారు ఆదివారం ఆయన పత్రికతో మాట్లాడుతూ దేశంలో మైనార్టీలకు అండగా నిలిచేది మైనారిటీలకు సరైన న్యాయం దక్కాలంటే అది కాంగ్రెస్ పార్టీ అధికారం చూస్తేనే జరుగుతుందని ఆయన అన్నారు వచ్చే ఎన్నికల్లో మైనార్టీలు అంతా కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు, టిఆర్ఎస్ పార్టీ మొదటగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ మైనార్టీలను మోసం చేశారని గుర్తు చేశారు మైనార్టీలకు ఇచ్చినటువంటి హామీ 12 శాతం రిజర్వేషన్ మొదట ప్రభుత్వం ఏర్పడగానే ఇస్తామని హామీ ఇచ్చి అది మరిచిపోయి రంజాన్ కు సంతలో దొరికే బట్టలు తెచ్చి పండుగ కానుకగా ఇచ్చానంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. నాడు ఇందిరాగాంధీ నుండి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి వరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు కుల మతాలకతీతంగా ప్రజాస్వామ్య పరిపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. మైనార్టీల్లో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారని వారి కావాల్సినటువంటి కనీస నిత్యవసర సరుకులు వారు కొనలేని స్థితిలో ఉన్నారని వంట గ్యాస్ ధర ఆకాశాన్ని అంటిందని. గత పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డును కూడా పంపిణీ చేయని ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని గుర్తు చేశారు చేవెళ్ల నియోజకవర్గం లో పామెన భీమ్ భరత్ కాంగ్రెస్ అభ్యర్థికి మైనార్టీలు అంతా అండగా నిలవాలని భారీ మెజారిటీతో ఆయనను గెలిపించాలని మైనార్టీ సెల్ తరపున పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు






# హాయ్ నాన్న స్టిల్ విడుదల





టాలీవుడ్ మోస్ట్ ప్రామిసింగ్ హీరోల్లో ఒకరు న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం హాయ్ నాన్న సినిమా చేస్తున్నాడని తెలిసిందే. తండ్రీ కూతుళ్ల అనుబంధం నేపథ్యంలో నాని 30 (ఔజీనితి 30)గా తెరకెక్కుతున్న ఈ మూవీకి శౌర్యువ్ (÷ూఠనీబీసాబీల) (డెబ్యూ డైరెక్టర్) దర్శకత్వం వహిస్తున్నాడు. మృణాళ్ ఠాకూర్ (ఓసబీనిజీ ÷ుఠజీబీస) హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 7న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో నాని టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. తాజాగా బోటు షికారు చేస్తున్న స్టిల్‌ను షేర్ చేశాడు నాని. ప్రతీ సీన్ వెనుక ఓ కథ ఉంటుంది..అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ఇప్పుడీ ఫొటో నెట్టింట హల్ చల్ చేస్తోంది. నాని మరోవైపు హాయ్ నాన్న విడుదల కాకముందే కొత్త సినిమా నాని 31 అప్‌డేట్ కూడా ఇచ్చాడని తెలిసిందే. ఈ మూవీని వివేక్ ఆత్రేయ డైరెక్ట్ చేస్తున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య విలన్‌గా నటిస్తున్నాడు. హాయ్ నాన్న డిసెంబర్ 9న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే హాయ్ నాన్న నుంచి లాంఛ్ చేసిన పాటలు, టైటిల్ గ్లింప్స్, గ్లింప్స్ వీడియో సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. ఈ మూవీలో మృణాళ్ ఠాకూర్ యశ్న పాత్రలో నటిస్తోండగా.. బేబి కైరా ఖన్నా నాని కూతురుగా నటిస్తోంది. హాయ్ నాన్న నుంచి రిలీజ్ చేసిన హార్ట్ టచింగ్ ట్యూన్స్, పాటలు సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి (అ÷ఎఓ), డాక్టర్ విజేందర్ రెడ్డి తీగల, మూర్తి కేఎస్ తెరకెక్కిస్తున్నారు.



# మళ్లీ దీపిక సెక్సీ మెరుపులు

బాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ బ్యూటీ దీపికా పదుకొణెళి ఇన్ స్టా సంచనాల గురించి చెప్పాల్సిన పనిలేదు. సక్సెస్ అయ్యాను కదా? అని కామ్ గా కూర్చుంటే పనవ్వదని అమ్మడికి బాగా తెలుసు. అందుకే నవతరం నాయికల తోనూ బ్యూటీ విషయంలో పోటీ పడుతుంది. ఎప్పటికప్పుడు అప్ డేట్ అవుతూ తనదైన ప్రత్యేకతని చాటుతుంది. ఆల్ట్రా స్టైలిష్ లుక్ లో అమ్మడు కొలువు దీరే విధానం గురించైతే మరో ముచ్చట అవసరం లేదు. క్యాలెండర్ గాళ్ల్ గా పాపులర్ అయిన తెరంగేట్రం చేసిన హీరోయిన్ కా బట్టి మ్యాగజైన్ కవర్ పేజీల కోసం ఏ రేంజ్ లో సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో గెస్ చేయొచ్చు. ఇప్పటికే పలు కవర్ పేజీలపై అందాలు ఆరబోసిన అమ్మడు మరోసారి ప్రఖ్యాత వోగ్ ఇండియా మ్యాగజైన్ పై తళుక్కున మెరిసింది. షూట్ తోకాకుండా ఏకంగా మ్యాగజైన్ తో నెటి జనుల ముందుకొచ్చింది. ఇదిగో ఇక్కడిలా బ్లాక్ కలర్ డిజైన్డ్ దుస్తుల్లో అమ్మడు సెగలు పుట్టిస్తూ కెమెరాకి ఫోజులిచ్చింది. చరణ్ - మహేష్.. ఎంత క్లోజ్ ఫ్రెండ్స్ అంటే.. షోల్డర్ లెస్ గౌను అమ్మడిని హైట్ అంతే గొప్పగా ప్రోజెక్ట్ చేస్తుంది. ఒక చేతిని హిప్ పై ..మరో చేతిని మోకాలిపై బ్యాలెన్స్ చేస్తూ బాడీని కాస్త బెండ్ చేస్తూ ఇచ్చిన భంగిమ ఆకర్షణీయంగా ఉంది. ఈ షూట్ కోసం దీపిక ఎంపిక చేసుకన్న యాక్సరీస్..జ్యువలెరీ మరింత అందాన్ని జోడించాయి. దీపిక పెదాలపై ఎర్రటి లిప్ స్టిక్ ..మ్యాకప్ ప్రతీది అమ్మడిని మరింత అందంగా మలిచాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఇక దీపిక సినిమాల సంగతి చూస్తే..బాలీవుడ్ మినహాయిస్తే తెలుగులో పాన్ ఇండియా చిత్రం కల్కితో తెరంగేట్రం చేస్తుంది. ఇందులో ప్రభాస్ కి జోడీగా నటిస్తుంది. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోన్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. ఇందులో దీపిక నటన ప్రత్యేకంగా ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతుంది



# యమ సెక్సీ పోజులో శామా సికిందర్

బాలీవుడ్ సోయగం శామా సికిందర్ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ఎలాంటి డిజైనర్స్ ధరించినా అందులో తనదైన మార్క్ తప్పనిసరి. యువతని హీటెక్కించే ఘాటు ఫోజులకు ఏమాత్రం కొదవుండదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా లో సెగలు పుట్టించాల్సిందే. గ్లామర్ ఎలివేషన్లో తనదైన మార్క్ తప్పనిసరంటూ చెలరేగుతుంది. డిజైనర్ దుస్తుల్లో షామా అందాలకి యవత ఫిదా అవ్వాల్సిందే. తాజాగా అమ్మడు సంప్రదాయ చీరందంలో తళుకులీనింది. ఎరుపు రంగు చీర పై మ్యాచింగ్ రవిక ధరించి వీపు అంతా కప్పేసింది. కానీ ఎద అందాల్ని మాత్రం పక్కాగా ప్రొజెక్ట్ చేసింది. ఎర్ర పైట పక్కకు జరిపి మరీ క్యామ్ కి ఫోజులిచ్చింది. ఆ సంగతి మిరర్ లో చెక్ చేసుకుని మరీ పిక్స్ చేసింది. ఇక అమ్మడి అలంకరణ.. చెవులీలు మాత్రం సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. శామా అనుచరగణం కామెంట్లు అంతే ఆసక్తికరం. ంబెనీ ఖీ।జీట - చరణ్ - మహేష్.. ఎంత క్లోజ్ ఫ్రెండ్స్ అంటే.. ఇలా శామా ఇన్ స్టాలో ఎంత ఫేమస్ అయినా ఏం లాభం? కెరీర్ పరంగా ఎలాంటి ఎదుగుదల లేదు. వృత్తి పరంగా ఇంకా వెనుకబడే ఉంది. 'ప్రేమ్ అగాన్' సినిమాతో బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ అటుపై 'మన్' ..'ది డెడ్లీ పార్ట్'.. 'బస్తీ'..'దూమ్ ధడాకా'..'కాంట్రాక్ట్' ..'సెక్సాహోలిక్' లాంటి సినిమాల్లో నటించింది. బ్యూటీ చివరిసారిగా నటించిన 'బైపాస్ రోడ్' లో నటించింది. ఆ సినిమా రిలీజ్ అయి మూడేళ్లు అవుతుంది. అప్పటి నుంచి ఇప్పటివరకూ కొత్త అవకాశాలేవి అందుకోలేదు. మరి తాజా ప్రయత్నాలేవైనా ఛాన్సులు తెచ్చి పెడతాయా? అన్నది చూడాలి. సొగసరి ప్రయత్నంలో మాత్రం లోపం లేదు. శక్తి వంచన లేకుండా శ్రమిస్తుంది. కానీ వరాలు ఇంకా ఆ గాడ్ ఇవ్వలేదు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR,Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276 Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com